

నేడు, రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నర్సాపూర్(జి), ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ఏఈ శంకర్ వెల్లడించారు. బోయ వాడ, పోస్టాఫీస్, పోలీస్‌స్టేషన్, ఎస్‌బీఐ బ్యాంక్, జియో ఆఫీస్ ఏరియాలో సోమ, మంగళవారాల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కరెంట్ ఉండదని ఆయన తెలిపారు. గణేష్ శోభాయాత్రకు అవసరమైన ఎత్తైన స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. వినియోగదారులు ఈ మార్పును గమనించి సహకరించాలని ఏఈ శంకర్ కోరారు. ఆయా ప్రాంతాల్లో ఉన్నవారు ముందుగానే జాగ్రత్తలు తీసు కోవాలని సూచించారు.

భూ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు

- రెండు విడతలుగా లైసెన్స్ గల సర్వేయర్లకు శిక్షణ
- ఇది వరకే మొదటి విడతలో 85 మందికి శిక్షణ పూర్తి
- రెండో విడతలో 81 మందికి కొనసాగుతున్న శిక్షణ
- జిల్లా వ్యాప్తంగా భూ భారతిలో 16,855 దరఖాస్తులు
- శిక్షణ పూర్తయితే భూ సమస్యలకు పరిష్కారం



సర్వేయర్లకు భూమి కొలతలపై శిక్షణ ఇస్తున్న దృశ్యం

భూసమస్యల పరిష్కారానికి అడుగులు పడు తున్నాయి. ధరణి వెబ్‌సైట్‌లో నమోదు కాక ఇబ్బందులు పడుతున్న రైతులు కష్టాలు తీరను న్నాయి. ఇందుకోసం లైసెన్సు గల సర్వేయ ర్లకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇసున్నారు. తద నంతరం భూ సమస్యల పరిష్కారానికి అధి కారులు చర్యలు తీసుకోనున్నారు.

ఖానాపూర్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మ డి ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోయి తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో ఏర్పడిన అప్పటి ప్రభుత్వం వ్యవసాయ భూముల రికార్డు లలో పారదర్శకత ఉండేందుకు ధరణి అనే వెబ్ సైట్‌ను అందుబాటులోకి తెచ్చింది. కాగా ధర ణిలో తలెత్తిన లోపాలతో ఇబ్బందులు పడ్డ తెలంగాణ రాష్ట్ర ప్రజలు భూ సమస్యల పరి ష్కారం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృ త్వంలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం భూ భారతిని అందుబాటులోకి తెచ్చింది. ఈ భూ భారతి ద్వారా భూసమస్యలను పరిష్కరించేందుకు క్షేత్ర స్థాయిలో గ్రామసభలు నిర్వహించి స్థానిక భూ సమస్యలపై రైతుల నుంచి ప్రభుత్వం దరఖాస్తు లను స్వీకరించింది. అలా స్వీకరించిన దరఖాస్తు లను ఆన్‌లైన్ చేసి పరిష్కరించే అవకాశం ఉన్న వాటన్నింటినీ సత్వరమే పరిష్కరించారు. సరి హద్దు వివాదాలు, ఇతర సమస్యలతో భూ భార తికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించాలంటే క్షేత్రస్థాయిలో భూ సర్వేను నిర్వహించాల్సిన పరి స్థితి నెలకొంది. ఈ దశలో ప్రభుత్వం వద్ద ఆశిం చిన మేరకు సర్వేయర్లు లేకపోవడంతో అను కున్న పని కాస్త నెమ్మదించింది. భూ భారతిలో రైతులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించేం దుకు సర్వేయర్లను సమకూర్చాలని ఆలోచనతో ప్రభుత్వం లైసెన్సుడ్ సర్వేయర్ల కోసం అర్హులైన వారి నుంచి దరఖాస్తులను కోరింది. దీంతో దర ఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ప్రస్తుతం శిక్షణ ప్రారంభమైంది. నిర్మల్ జిల్లాలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారానికి వడివడిగా అడుగులు వేస్తూ రెండో విడత లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణను సైతం ప్రభుత్వం ప్రారంభించింది.

రెండు విడతలుగా కొనసాగుతున్న శిక్షణ...

నిర్మల్ జిల్లాలో నెలకొన్న భూ సమస్యల పరి ష్కారం కోసం సర్వేయర్లను నియమించేందుకు ప్రభుత్వం లైసెన్స్‌డ్ సర్వేయర్ల కోసం దరఖాస్తు లు కోరింది. ఈ లైసెన్స్‌డ్ సర్వేయర్ల కోసం దర ఖాస్తు చేసుకునే వారికి 2025 మే 17వ తేదీ ఆఖరు తేదీగా నిర్ణయించింది. కాగా మొదటి విడతలో 112 మంది దరఖాస్తు చేసుకోగా 85 మంది మాత్రమే రిపోర్ట్ చేశారు. 85 మందికి 50 రోజులపాటు శిక్షణ పూర్తిచేసి వారికి పరీక్ష సైతం నిర్వహించారు. ఈ నెల 17వ తేదీన లైసె న్స్‌డ్ సర్వేయర్ల పరీక్ష ఫలితాలు సైతం వచ్చా యి. ఇందులో 27 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లుగా అర్హత సాధించినట్లు అధికారులు చెబుతున్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్ పరీక్షలో అర్హత సాధించిన



శిక్షణపై అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకుంటున్న కలెక్టర్

వారికి సప్లిమెంటరీ పరీ క్షను నిర్వహించనున్నా రు. ఆగస్టు 18వ తేదీ నుంచి జిల్లాలో రెండో విడత లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ ప్రారంభమైం ది. రెండో విడతలో 100 మంది దరఖాస్తు చేసుకోగా 81 మంది మాత్రమే రిపోర్ట్ చేశారు. వీరికి ఆగస్టు 19వ తేదీ నుంచి సెప్టెంబరు 29వ తేదీ వరకు 50 రోజులపాటు శిక్షణ కొనసాగనుంది. ఈ శిక్షణ అనంతరం జేఎ న్‌టీయూ ద్వారా పరీక్ష నిర్వహించి లైసెన్సుడ్ సర్వేయర్లను ఎంపిక చేయనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

భూ భారతిలో 16,855 దరఖాస్తులు...

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెచ్చి న భూ భారతిలో నిర్మల్ జిల్లాలోని 18 మండ లాల్లో గల 410 రెవెన్యూ గ్రామాల్లో 16,855 భూ సమస్యలపై రైతులు దరఖా స్తులు చేసుకున్నారు. ఈ దరఖా స్తులు అన్నింటిని ఆన్‌లైన్ చేసిన అనంతరం 13,699 సమస్యలకు నోటీసులను జారీ చేసినట్లు అధి కారులు చెబుతున్నారు. 6.040 దరఖాస్తుల తాలూకు సమస్య లను పరిష్కరించి వారికి త్వర లోనే పత్రాలను అందజేయను న్నట్లు అధికారులు చెబుతు న్నారు. ఈ దరఖాస్తులలో చాలా రకాల సమస్యలు ఉండడంతో వాటిని పరిష్కరించే దిశగా ప్రభుత్వం క్రమేపి అడుగులు వేస్తోంది. ఇందులో భాగంగానే క్షేత్ర స్థాయిలో ఉన్న భూ సమస్యలను పరిష్కరించేం దుకు లైసెన్స్‌డ్ సర్వేయర్లను అందుబాటులోకి తెస్తున్నారు. ఒక్కో మండలానికి ఆయా మం డలం భూ విస్తీర్ణాన్ని బట్టి ఐదు నుంచి ఏడు గురు లైసెన్స్‌డ్ సర్వేయర్లను కేటాయించనున్న ట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఏడీ పర్యవేక్షణలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ కొనసాగుతోంది.

సర్వేయర్ల కోసం బీటెక్, ఎంటెక్ విద్యార్థుల దరఖాస్తులు...

నిర్మల్ జిల్లాలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల కోసం ప్రభుత్వం దరఖాస్తులు కోరగా ఇంటర్మీడియట్ ఎంపీసీ 60 శాతం మార్కులు పొందిన వారితో పాటు బీటెక్ సివిల్ ఇంజనీరింగ్ పూర్తిచేసిన వారిని అర్హులుగా ప్రకటించింది. వచ్చిన దరఖా స్తులలో ఇంటర్మీడియట్ ఎంపీసీ 60 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారి నుంచి 20 శాతం మంది ఉండగా బీటెక్, ఎంటెక్ సివిల్ ఇంజనీ రింగ్ పూర్తిచేసిన వారు మెజారిటీ అభ్యర్థులు ఉన్నట్లు చెబుతున్నారు. ఉన్నత చదువులు చది విన వారు కూడా లైసెన్స్‌డ్ సర్వేయర్లకు పోటీ పడడంతో జిల్లాలో నిరుద్యోగ సమస్య ఏ మేరకు ఉందో తెలుస్తుందని పలువురు అభిప్రాయపడు తున్నారు.

సర్వేయర్ల రాకతోనే భూ సమస్యలకు పరిష్కారం...

జిల్లాలో మొదటివిడత లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణ కాలం పూర్తయిన నేపథ్యంలో ఈ నెల 18వ తేదీ నుంచి రెండోవిడత లైసెన్సుడ్ సర్వేయర్ల శిక్షణ ప్రారంభమైంది. సెప్టెంబరు 29వ తేదీకి రెండోవిడత లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ కాలం పూర్తికానుంది. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 13,699 భూ సమస్యల దరఖాస్తులు పరి ష్కారం కావాలంటే లైసెన్స్‌డ్ సర్వేయర్లు అందుబాటులోకి రావాలని అధికారులు చెబుతున్నారు. వీరు పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలోకి వచ్చిన తర్వాత భూ సమస్యల న్నింటికీ పరిష్కారం దొరుకుతుందంటున్నారు. శిక్షణ కాలం పూర్తయిన తర్వాత వీరిని ఏ విధంగా ఉపయోగించుకుంటుందో ప్రభుత్వం విధివిధానాలను ప్రకటిస్తుం దని చెబుతున్నారు.

రెండో విడత శిక్షణ కొనసాగుతోంది...

ఆర్.సుదర్శన్ , ఏడీ, సర్వే లాండ్ రికార్డ్స్, నిర్మల్ జిల్లా



నిర్మల్ జిల్లాలో మొదటి విడత లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ పూర్తయింది. రెండో విడత లైసెన్స్‌డ్ సర్వేయర్ల శిక్షణ ఈ నెల 18వ తేదీన జిల్లా కేంద్రంలోని పెన్షనర్ల సంఘ భవనంలో ప్రారంభ మైంది. సెప్టెంబరు 29వ తేదీతో రెండో విడత లైసెన్స్ సర్వేయర్ల శిక్షణ పూర్తవు తుంది. లైసెన్సుడ్ సర్వేయర్లు అందుబాటులోకి వస్తే క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయి. ప్రతి మండలానికి ఐదు నుంచి ఏడుగురిని కేటాయించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేస్తోంది

సృజనాత్మకతతో ముందుకు సాగాలి

- నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటేష్



కార్యక్రమంలో మాట్లాడుతున్న నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటేష్

భైంసా, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): నేటి పో టీతత్వ యుగంలో విద్యార్థులు దీటుగా రాణిం చేందుకు గాను సృజనాత్మక దోరణి విధానాల తో ముందుకు సాగాలని నిజామాబాద్ జిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటేష్ సూచిం చారు. ఆదివారం భైంసాలోని గుజిరిగల్లి శ్రీ స రస్వతీ శిశు మందిర్‌లో జరిగిన జిల్లా స్థాయి విజ్ఞానమేళా ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మారుతు న్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక రంగాలపై అవగాహన పెంపొందిం చుకొని అగ్రగాములుగా ఎదగాలని ఆకాంక్షిం చారు. విజ్ఞానమేళా సమాజ అభివృద్ధికి పునాది అవుతుందన్నారు. విజ్ఞానమేళా వేదికలు కొత్త అవిష్కరణలకు మార్గం కావాలన్నారు. ప్రతి వి ద్యార్థి ఆలోచనలో సృజనాత్మకత, పరిశోధన దృ క్పథం ఉండాలన్నారు. ఈ సందర్భంగా విద్యా ర్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులలో ఉత్తమ ప్రాజె క్టులను ఎంపిక చేసి బహుమతులను అందజే శారు. ఇందులో విభాగ్ కార్యదర్శి సరుకొండ దామోదర్, పాఠశాల అధ్యక్ష, కార్యదర్శులు డి. శ్రీధర్, పెండెపు కాశీనాథ్, ప్రబంధకారిణి ప్రతి నిధులు రమేష్ మహాశెట్టివార్, తోట రాము, బన్నెల్లి సుదర్శన్, శివకుమార్ బచ్చువార్, పాఠ శాల ప్రధానోపాధ్యాయులు శ్రీరాముల గంగాధ ర్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి : ఏఎస్పీ అవినాష్



మాట్లాడుతున్న ఏఎస్పీ అవినాష్ కుమార్

భైంసా, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): శాంతి భద్రతల పరిరక్షణకే పోలీసు శాఖ నిరంతరం క మ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తుందని భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రమైన భైంసాలోని రాజీవ్‌నగర్ కాలనీ పరిధిలో కమ్యూనిటీ కాం టాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. . అసాంఘిక కార్యకలపాల కట్టడి చేసేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందన్నారు. కాలనీల్లో, ఇం టి పరిసరాల్లో అనుమానితంగా సంచరిస్తే పోలీ సులకు సమాచారం అందించాలన్నారు. బెట్టింగ్ మాయజలంలో పడితే జీవితాలు బుగ్గిపాలవు తాయని వెల్లడించారు. నేర నియంత్రణకు సీ సీ కెమెరాలు ఏర్పాటు ఎంతో ముఖ్యమని, ఆ ది శగా ఏర్పాటు చేసుకొని పోలీసులకు సహకరిం చాలని కోరారు. ప్రజలు సైబర్‌క్రైమ్ పట్ల జాగ్ర త్తగా ఉండాలని, తెలియని మెసేజ్‌లను, లింకు లను ఓపెన్ చేయవద్దన్నారు. మత్తు పదార్థాల కు దూరంగా ఉండాలని సూచించారు. ఎక్కడైన గంజాయి సేవించడం గా నీ, విక్రయించినట్లు, రవా ణా చేస్తున్నట్లు ఉంటే వెం టనే 100 కాల్ చేసి సమా చారం ఇవ్వాలన్నారు. స మాచారం ఇచ్చిన వారి వి వరాలు గోప్యంగా ఉంచు తామని వెల్లడించారు. క మ్యూనిటీ కాంటాక్ట్ ప్రో గ్రాంలో భాగంగా టౌన్ సీఐ గోపినాథ్, ఎస్ఐ నవనీత్ రె డ్డిలు తనిఖీలు చేపట్టి సరైన పత్రాలు లేని 86 వాహనాలు స్వాధీనం చేసుకున్నారు.

శాంతియుతంగా గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

భైంసా రూరల్ : శాంతియుతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని ఏఎస్పీ అవినాష్ కుమార్ అన్నారు. ఆదివారం రూరల్ పోలీస్ స్టేషన్‌లో రాబోయే గణేష్ ఉత్సవాల సందర్భంగా రూరల్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన శాంతి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, యు వకులతో ఉత్సవాల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గణేష్ మండపాల నిర్వాహకులు ప్రతిరోజు రాత్రి ఇద్ద రు చొప్పున డ్యూటీ చేయాలన్నారు. సమస్య పెద్దది కాకుండా చిన్నదిగా ఉన్నప్పుడే పోలీ సులకు సమాచారం అందించాలని, పోలీసులు ఇరవై నాలుగు గంటలు ప్రజలకు అందు బాటులో ఉంటారని సూచించారు. గ్రామ పెద్దల తో కలిసి ఒక వాట్సాప్ గ్రూప్ తయారు చేసు కొని గణేష్ ఉత్సవాలతో పాటు గ్రామ అభివృద్ధి గురించి అందులో చర్చించుకోవాలన్నారు. మహా రాష్ట్రకు సంబంధించిన క్లోజ్డ్ డీజే బాక్సులను వాడితే సీజ్ చేస్తామని సీఐ నైలు అన్నారు. ప్రారంభం నుంచి నిమజ్జనం వరకు ఆదర్శ వంతంగా మండపాల నిర్వహణ చేసిన వారిలో ఒక మండపాన్ని ఎంపిక చేసి బెస్ట్ ఐడల్‌గా ప్రకటిస్తామన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందున నాయ కుల మాయ మాటలలో పడి గొడవలు చేసి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఏఎస్పీ సూచిం చారు. ఇటీవల జరిగిన కొన్ని కేసుల ఛేదనలో చాకచక్యంగా వ్యవహరించి పరిష్కారానికి కృషి చేసిన రూరల్ సీఐ నైలును ఈ సందర్భంగా ఆయన అభినందించారు. నిమజ్జనం రోజు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చెరు వుల వద్ద గజ ఈతగాళ్లను నియమించుకో వాలని తెలిపారు.

మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల ఆర్ఎల్‌సీగా సలీమొద్దీన్



ఆర్ఎల్‌సీగా బాధ్యతలు స్వీకరిస్తున్న సలీమొద్దీన్

ఖానాపూర్, ఆగస్టు 24 (ఆంధ్ర జ్యోతి) : తెలంగాణ మైనారిటీ రెసిడెన్షి యల్ పాఠశాలల ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాలస్థాయి కో-ఆర్డినేటర్ (ఆర్ ఎల్‌సీ)గా ఎండీ సలీమొద్దీన్ నియమి తులయ్యారు. ప్రస్తుతం తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల, కళా శాల ఖానాపూర్‌లో రసాయన శాస్త్ర అధ్యాపకులుగా పనిచేస్తున్న సలీమొ ద్దీన్‌ను నిర్మల్, ఆదిలాబాద్ ఆర్ ఎల్ సీగా నియమిస్తూ తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ యాజమాన్యం వెల్ఫేర్ సొసైటీ కార్యాలయం హైదరాబాద్ సెక్రెటరీ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆదివారం సలీ మొద్దీన్ నిర్మల్‌లో బాధ్యతలు స్వీకరించారు. గతంలో సైతం ఆర్ఎల్‌సీగా విధులు నిర్వహిం చి మెరుగైన పనితీరుతో నిబద్ధతతో ఉన్నతా ధికారుల మన్ననలు పొందిన సలీమొద్దీన్ తిరి గి ఆర్ఎల్‌సీగా నియమితులవ్వడం రెండు జిల్లాల్లో పలు మైనారిటీ రెసిడెన్షియల్ పాఠ శాలల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యాయులు, అధ్యాపకు లు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

ఓటు చోరీపై కొవ్వొత్తులతో నిరసన



కొవ్వొత్తులతో ర్యాలీ దృశ్యం

సోన్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : మండలం లోని గంజాల్ గ్రామంలో ఓటు చోరీ పై కొవ్వొ త్తులతో ఇందిరా ఫెలోషిప్ జోనల్ ఇన్‌చార్జి అల్లూరి కృష్ణవేణి ఆధ్వర్యంలో నిరసన తెలిపా రు. ఎన్నికల కమిషన్‌కు, ప్రధాని నరేం ద్ర మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దేశ వ్యాప్తంగా ఎన్నికల లిస్టులో అనేక అక్రమా లు జరిగాయని, భారత రాజ్యాంగాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. కార్య క్రమంలో ఇందిరా ఫెలోషిప్ సభ్యులు వాసవి, కొండా రేఖ, లక్ష్మీ, గీత, సౌమ్య, నిర్మల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగాధర్, మాజీ సరస్వతి కాలువ డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్య క్షులు మోహినొద్దీన్, గ్రామ పార్టీ అధ్యక్షులు భాస్కర్, ఎంపీటీసీ మల్లయ్య, ఉప సర్పంచ్ ముత్తన్న, మహేందర్, లింగయ్య, స్వామి, శ్రీధర్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి కమిటీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి

- ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామారావ్ పాటిల్



గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులతో మాట్లాడుతున్న ముథోల్ ఎమ్మెల్యే


భైంసా, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): మార్గద ర్శకమైన విధానాల ద్వారా గ్రామాభివృద్ధి కమి టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ సూచించారు. ఆదివారం మండలంలోని వాలే గావ్ గ్రామాభివృద్ధి నూతన కార్యవర్గం భైంసా లోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ముథోల్ ఎ మ్మెల్యే పవార్ రామరావ్‌తో బేటి అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాటిల్ గ్రామాభివృ ద్ధి కమిటీ ప్రతినిధులకు పలు అంశాలపై ది శ,నిర్దేశం చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్య లను అధికారుల దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరిం ప చేసేందుకు అంకితభావంతో పాటుపడల న్నారు. కమిటీ ప్రతినిధులు పాదర్శకత విధా నాలతో ఆదర్శవంతగా నడుచుకోవాలన్నారు. గ్రామస్తులందరి కష్ట,సుఖాల్లో కమిటీలు పాలు పంచుకోవాలన్నారు. అల్లర్లకు, గొడవలకు అ స్కారం లేకుండా చూడాలన్నారు.ఈ సందర్భం గా గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులు తెలిపిన పలు సమస్యల పరిష్కారానికి,సూచించిన అభి వృద్ధి పనులు చేపట్టేందుకు హామీనిచ్చారు. ఇం దులో బాగంగా గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షు లు మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు పుండలీక్ పాటి ల్, కోశాధికారి మహష్ పాటిల్, ప్రతినిధి బా లు పాటిల్‌లను ఎమ్మెల్యే పవార్ రామరావ్ పాటిల్ అభినందించి ఘనంగా సన్మానించారు. ఇందులో బీజేపీ ప్రతినిధులు సోలంకే భీంరావ్ పాటిల్, బీజేవైఎం ప్రతినిధి గంగా ప్రసాద్, స తీస్, శ్రీనులతో పాటు పలువురు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శం...

ముథోల్ : సర్వాయి పాపన్న గౌడ్ జీవితం ఆదర్శమని ముథోల్ ఎమ్మెల్యే పవార్ రామా రావు పటేల్ అన్నారు. మండల కేంద్రమైన ముథోల్‌లో ఆదివారం ముథోల్ మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన 375వ సర్వా యి పాపన్న గౌడ్ జయంతికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ... సబ్బండ వర్గాలకు కృషి చేసిన మహా వ్యక్తి సర్వాయి పాపన్న గౌడ్ అని ఆయన జీవిత చరిత్ర నేటి సమాజానికి ఆదర్శమని అన్నారు. పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ గౌడ్, ఖలీద్, పోతన్న యాదవ్, రాజేందర్, అనిల్, కోరి పోతన్న, టి. రమేష్, ఎస్. పోశెట్టి, జీవన్, శివరాం, వెంకటేష్, నారా యణ, గౌడసంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలను ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చిదిద్దుతా

- ముథోల్ మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావ్ పాటిల్



ఏకముఖి హన్మాన్ మందిర కమిటీ శ్రేణులతో మాట్లాడుతున్న ముథోల్ మాజీ ఎమ్మెల్యే

భైంసా, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): నియోజ క వర్గ పరిధిలోని వివిధ క్షేత్రాలలో గల ఆల యాల్లో అన్ని రకాల వసతులు, సౌకర్యాలు మె రుగుపరచి ఆదర్శ ఆధ్యాత్మిక కేంద్రాలుగా తీర్చి దిద్దుతున్నామని ముథోల్ నియోజక వర్గ కాం గ్రెస్ ఇన్‌చార్జీ, మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయ ణరావ్ పాటిల్ వెల్లడించారు. ఆదివారం భైం సాలోని ఏకముఖి హనుమాన్ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మా ట్లాడారు. ప్రాధాన్యతానుసారం ఆలయాల ని ర్మాణం, పునర్ నిర్మాణం, ఇతర ప్రగతి పనుల ను చేపడుతున్నామని వివరించారు. అభివృద్ధి అనేది ఏకకాలంలో సాధ్యం కాదని, దశలవారీ గానే సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మున్సి పల్ కేంద్రమైన భైంసాలోని సుదవాగు శివాల యానికి ఆర్అండ్‌బీ శాఖ ద్వారా రూ.65 లక్ష లతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు చేపట్టామ ని తెలిపారు. గడ్డెన్నవాగు ప్రాజెక్టు ఎగువ భా గంలోని మిషన్ భగీరథ పథకం సమీపంలోని ఏకముఖి హన్మాన్ ఆలయానికి జాతీయ ఉ పాధి హమీ పథకం నిధులు రూ.18 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణపు పనులు త్వరలోనే ప్రా రంభం కానున్నాయని వివరించారు. ఇందులో ఆలయ కమిటీ ప్రతినిధులతో పాటు భైంసా, ముథోల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శంకర్ చం ద్రే, బెజ్జంకి ముత్యం రెడ్డి, కుంటాల మాజీ ఎం పీపీ సయ్యాజీ భోజరామ్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికల్లో ఆదివాసీలకే సీట్లు కేటాయించాలి

- తుడుం దెబ్బ రాష్ట్రఉపాధ్యక్షుడు వి.భూమయ్య డిమాండ్



సమావేశంలో మాట్లాడుతున్న తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.భూమయ్య

నిర్మల్ టౌన్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కేంద్రంలోని పెన్షనర్ భవనంలో ఆది వారం తుడుందెబ్బ జిల్లా అత్యవసర సమా వేశం వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి. భూమయ్య మాట్లా డుతూ... స్థానిక ఎన్నికల్లో ఆదివాసీలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. ఎస్టీ రిజర్వేషన్ ఉన్న స్థానాల్లో ఆదివాసీలకే సీట్లు కేటాయించి, వారిని గెలిపించడానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఆదివాసి తెగలకు సీట్లు కేటా యించిన పార్టీలకే పూర్తిస్థాయిలో తమ మద్ద తు ఉంటుందని స్పష్టం చేశారు. అర్హులైన ఆది వాసీలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం లేదని, ఇం దిరమ్మ ఇళ్లు ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఆదివా సీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు సంబంధించి అటవీ అధికారుల దాడులను ఆపాలని భూమయ్య డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పట్టాలు ఇచ్చినప్పటికీ ఫారెస్ట్ అధికా రులు కావాలని అడ్డుకుని చెట్లు నాటుతు న్నారని ఆరోపించారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని, అటవీ అధికారులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, క్రిమినల్ కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో అత్యధికంగా ఆదివా సీలు నివసిస్తున్నారని, వారికి రాజకీయాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని ఆయన అన్నా రు. సమస్యల పరిష్కారం కోసం త్వరలోనే మండ లంలోని తహసీల్దార్ కార్యాలయం ముట్టడి కార్యక్రమం ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశంలో జేఏసీ కన్వీనర్ మంద మల్లేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంచు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు తొడసం గోవర్ధన్, జిల్లా కమిటీ సభ్యులు పోతురాజు శ్రీనివాస్, బొర్ర భీమేష్, శ్రీనివాస్, భూమేష్ తదితరులు పాల్గొని చర్చించారు.

అతిథి అధ్యాపకులకు అందని వేతనాలు

- నిర్మల్ జిల్లాలోని మూడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో మూడు నెలలుగా అందని వేతనాలు
- కనీస ఉద్యోగ భద్రత లేకుండా విధులు



ముథోల్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్యాశాఖలో పని చేస్తున్న అతిథి అధ్యాపకులకు మూడు నెలలుగా వేతనాలు రాక పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అరకొర వేతనాలతో సేవలందిస్తున్న డిగ్రీ అతిథి అధ్యాపకులకు సమయానికి వేతనాలు అందక అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. గత మూడు నెలలకు సంబంధించిన వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. నిర్మల్ జిల్లాలో మొత్తం 3 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలు ఉన్నాయి. ఇందులో మొత్తం 32 మంది అతిథి అధ్యాపకులు విధులు నిర్వహిస్తున్నారు. నిర్మల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 12 మంది విధులు నిర్వహిస్తుండగా, భైంసా గోపాల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 12 మంది, ముథోల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 8 మంది అతిథి అధ్యాపకులు పని చేస్తున్నారు. రెగ్యులర్ అధ్యాపకులతో పాటు తాము కూడా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ఉద్యోగ భద్రత లేదు. వచ్చే వేతనం కూడా నెల నెల సక్రమంగా రావడం లేదని అలాగే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పేర్కొంటున్నారు. ఏప్రిల్, జూన్, జూలై మాసాలకు చెందిన వేతనాలు అందట్లేదని పేర్కొంటున్నారు. విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేస్తున్నామని, సమయానికి వేతనాలు అందడం లేదని వాపోతున్నారు. ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు సేవ చేస్తున్నామనే సంతృప్తి తప్ప కుటుంబ పోషణ భారంగా మారిందని, నెల నెల వేతనాలు రాక అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి తమ పెండింగ్‌లో ఉన్న వేతనాలు అందజేస్తూ, ఉద్యోగ భద్రత కల్పించాలని వేడుకుంటున్నారు.

గజ్జలమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తజనం

కుంటాల, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం కుంటాల స్థానిక గజ్జలమ్మ ఆలయానికి ఆదివారం భక్తజనం పోటెత్తింది. మండలం నలుమూలల నుండే కాకుండా పక్క మండలాల నుండి సైతం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి గజ్జలమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ఖానాపూర్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని గోసంపల్లె గ్రామంలో నూతనంగా చేపట్టిన ముక్తినాథ వైద్యనాథేశ్వరాలయం (శివాలయం) నిర్మాణానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో విరాళాలను సేకరిస్తున్నారు. కాగా ఆదివారం గోసంపల్లె గ్రామానికి చెందిన ఆమంద సత్తన్న అనే భక్తుడు శివాలయ నిర్మాణానికి రూ. 50,116లను విరాళంగా అందజేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం దాతలు ముందుకొచ్చి విరాళాలను అందజేయడం అభినందనీయమని, వారికి శివయ్య కృప ఉంటుందని ఆలయ కమిటీ బృందం పేర్కొంది.

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి

సిరికొండ, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త పనిచేయాలని రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ మండల అధ్యక్షుడు కుర్మా సదానందం అన్నారు. ఆదివారం మండలంలోని వాయిపేట్, చిమ్మన్ గుడి, భీంపూర్, చింతగూడ, తదితర గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ గ్రామ కమిటీలకు చెందిన సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షేక్ ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి



కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తూ..

రాష్ట్రంలో దొరల పాలన పోయింది

- ఉమ్మడి జిల్లా డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి
- కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

తలమడుగు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో దొరల పాలన పోయి ప్రజాపాలన కొనసాగుతుందని ఉమ్మడి అదిలాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ అడ్డి బోజ రెడ్డి అన్నారు. ఆదివారం అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని దేవపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. కనీసం నిరుద్యోగులకు ఉద్యోగులు రాలేదన్నారు. కేవలం కొంతమందికీ రాజకీయ పదవులు వచ్చాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ఇచ్చిన హామీలను దశలవారీగా అమలుపరుస్తుందన్నారు. ఇప్పటికే మహిళలకు ఉచిత బస్సు పాస్, 500కి గ్యాస్ కనెక్షన్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అర్హులైన నిరుపేదలకు ఐదు లక్షలతో ఇంద్రమ్మ ఇళ్ల నిర్మాణం ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందిస్తున్నామన్నారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 75 వేల ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు. అంతేకాకుండా రైతులకు రుణమాఫీతో పాటు రైతుబంధు డబ్బులు పెంచి ఇవ్వడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను చూసి టిఆర్ఎస్ బిజెపి పార్టీల నుంచి కాంగ్రెస్ పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారన్నారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పదవుల కోసం టిఆర్ఎస్ బిజెపి నాయకులు చెప్పే మాయ మాటలు నమ్మి ఎవరు మోసపోవద్దన్నారు. గ్రామ అభివృద్ధి కోసం యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం ఎంతో అభినందనీయం అని ఆయన ఈ సందర్భంగా పేర్కొనారు.

గ్రామ అభివృద్ధి కోసం చెరువుల మరమ్మతులు, బస్టాండు నిర్మాణం., మరో 50 ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయిస్తామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు హంగు ఆర్భాటాలు తప్ప చేసేది ఏమీ లేదన్నారు. అనంతరం దేవపూర్ గ్రామానికి చెందిన యువకులు ఆయా కుల సంఘాల అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరారు. ఇందులో మాజీ ఎంపీ సోయం బాబురావు, ఆడే గజేందర్ మాజీ జడ్పీటసీ గోక గణేష్ రెడ్డి, బాబన్న, ప్రతాప్, సాంబశివ ప్రవీణ్ రెడ్డి, తిరుపతి, సిలార్ భూమన్న, తదితరులు పాల్గొన్నారు.



చందూరిలో పునాదుల్లో ఉన్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు

ఇందిరమ్మ ఇళ్లకు.. ఇసుక కొరత

(5వ పేజీ తరువాయి...)

అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఇందిరమ్మ ఇళ్ల ప్రభుత్వం మంజూరు చేయడంతో పోటాపోటీగా గ్రామస్థాయి నుంచి పుట్టుకొచ్చిన కాంట్రాక్టర్లు పెరుగుతున్నా.. ముడి సరుకుల ధరలు చూసి బెంబెలెత్తుతున్నారు. ఇసుక అందుబాటులో లేకపోతే మధ్యలోనే కాంట్రాక్టు పనులు ఆపేసి వెళ్లి పోవాల్సి వస్తుందని పలువురు కాంట్రాక్టర్లు అంటున్నారు. ప్రభుత్వం ప్రతీ ఇంటి నిర్మాణానికి మరో రూ.1.50 లక్షలు పెంచాలని.. అప్పుడే రాష్ట్ర ప్రభుత్వం ఆశించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు పూర్తి అవుతాయని ఏజెన్సీ వాసులు పేర్కొంటున్నారు.



కుసులాపూర్ వాగు దాటి సర్వేకి వెళ్తున్న ఏఈఓ

వాగులు దాటి.. అధికారి సర్వే

బోథ్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న వివిధ పంటల భూములను సకాలంలో సర్వే పూర్తి చేయాలని ఆదేశాలు రావడంతో వ్యవసాయ శాఖ అధికారి పల్లె బాట పట్టారు. దీనిలో భాగంగా ఆదివారం వ్యవసాయ శాఖ అధికారులు సర్వే పనులు చేపట్టారు. దీంతో కుచ్చిలాపూర్ గ్రామ రైతులు గ్రామ ఏఈవో సంతోష్, తదితరులను వాగు దాటించి సర్వే చేయించుకున్నారు. సర్వే కోసం రైతులతో పాటు అధికారులు సైతం తిప్పలు పడుతున్నారంటున్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

భీంపూర్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని వడూర్ గ్రామంలోని పలు కుటుంబాలను మాజీ మంత్రి జోగు రామన్న ఆదివారం పరామర్శించారు. దీనిలో భాగంగా గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ తోడేటి భోజన్న తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా.. వారి కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే, అదే గ్రామానికి చెందిన మంగదుడ్ల వెంకటేష్‌కు ఇటీవల కాలుకి శస్త్ర చికిత్స జరగడంతో వారిని ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గడ్డం లస్మన్న, గోవర్ధన్ యాదవ్, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రాజు, తదితరులు ఉన్నారు.



● పరామర్శిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న



కజ్జర్లలోని శబరిమాత ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న నాయకులు



పెద్దసంఖ్యలో పాల్గొన్న శబరిమాత భక్తులు

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకోవాలి

● మాజీ ఎంపీ సోయం బాపూరావు ● కజ్జర్లలో శబరిమాత అఖండ జ్యోతిని దర్శించుకున్న నాయకులు

తలమడుగు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక మార్గంలో నడుచుకోవాలని మాజీ ఎంపీ సోయం బాపూరావు కోరారు. ఆదివారం మండలంలోని కజ్జర్ల గ్రామంలో నిర్వహిస్తున్న శబరిమత అఖండ జ్యోతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మానసిక ప్రశాంతత కోసం సద్గురు చూపిన సన్మార్గంలో నడుచుకోవాలని కోరారు. శ్రావణమాసంలో నెలరోజుల పాటు ఎంతో భక్తి శ్రద్ధలతో సద్గురు శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు. అదేవిధంగా జిల్లాలో గల శబరిమాత ఆలయాలకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తలమడుగు మండలంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఎక్కువ నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు. ఇందులో నాయకులు ఆడే గజేందర్, గోవర్ధన్ రెడ్డి, బాపన్న, కిరణ్ కుమార్, కమలాకర్, దేవా రెడ్డి, స్వామి, నారాయణరెడ్డి, శబరిమాత భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరానికి స్పందన



రోగులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఖానాపూర్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో నిర్మల్ పట్టణానికి చెందిన డాక్టర్ రమేష్ రెడ్డి హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్య శిబిరంలో 400ల మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో నిర్మల్ రమేష్ రెడ్డి ఆసుపత్రికి చెందిన డాక్టర్ వేణుగోపాలకృష్ణ, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ నాగరాజులతో కూడిన వైద్య బృందం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బూసి నరేందర్, నాయకులు అనుప హరీష్, జంగిలి రాజేందర్, బక్కశెట్టి అశోక్, బొమ్మెన రాకేష్, రాజేందర్, రాజేందర్, తదితరులున్నారు.

పంటలపై అడవి పందుల దాడులు



పంటను చూపుతున్న రైతు అల్మియా

ఖానాపూర్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : ఆరుగాలం శ్రమించి పండించుకున్న పంటలపై అడవిపందులు దాడి చేసి బీభత్సం సృష్టించాయి. మండలంలోని సుర్జాపూర్ గ్రామాన్ని ఆనుకొని షేక్ అల్మియా అనే రైతు తన వ్యవసాయ భూమిలో మొక్కజొన్న, పత్తి, పసుపు పంటలను సాగు చేశాడు. కాగా ఆదివారం తెల్లవారు జామున తన వ్యవసాయ క్షేత్రంపై గుంపులు గుంపులుగా దాడి చేశాయని రైతు అల్మియా ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేలలో బీభత్సం సృష్టిస్తున్న అడవి పందులను తరిమేందుకు వెళ్లిన తనపై సైతం దాడికి యత్నించాయన్నారు. అడవి పందులు తనపై దాడి చేసేందుకు ప్రయత్నించడంతో వాటి నుంచి తప్పించుకొని ప్రాణాలు కాపాడుకున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తన వ్యవసాయ క్షేత్రంలో ఎకరం మొక్కజొన్న పంటను, కొంత పత్తి, మరికొంత పసుపు పంటను అడవి పందులు ధ్వంసం చేశాయని రైతుకన్నీటి పర్యంతమయ్యారు. ప్రభుత్వం ఆదుకొని తనకు నష్టపరిహారం అందించి అండగా నిలవాలని రైతు వేడుకుంటున్నారు.

దిమ్మదుర్తిలో పాపన్న గౌడ్ జయంతి

మామడ, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని దిమ్మదుర్తిలో ఆదివారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి ఉత్సవాలు గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇందులో గౌడ సంఘం నాయకులు సురేందర్ గౌడ్, వెంకట రమణ గౌడ్, గంగాగౌడ్, శ్రీనివాస్, చిన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



ఉత్సవాలు నిర్వహిస్తున్న గౌడసంఘం సభ్యులు

'అభివృద్ధిని చూసి ఓర్వలేక ఆరోపణలు'



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ముథోల్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : తాము చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వ లేక ఓ నాయకుడు తప్పుడు ప్రచారాన్ని చేయడాన్ని ఖండిస్తున్నట్లు ముథోల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రా వుల గంగారెడ్డి అన్నారు. మండల కేంద్రమైన ముథోల్‌లో ఆదివారం ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడారు. ఎడ్‌బిడ్ గ్రామంలో ఇటీవల సీసీ రోడ్డు వివాదంపై స్పందించారు. తాము గ్రామంలో ప్రజల కోరిక మేరకు ప్రభుత్వం నిధులతో రూ. 62 లక్షలతో సీసీ రోడ్డులు నిర్మించామన్నారు. రెండు బోర్ బావులను కూడా తవ్వించామన్నారు. అయితే ఇప్పటికి గ్రామంలో రూ. 30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును పంచాయతీ రాజ్ అధికారులు ఆన్‌లైన్‌లో బిల్లు చేయలేదన్నారు. చేయ ని సీసీ రోడ్డు రూ. 7 లక్షల రూపాయల పనికి ఆన్‌లైన్‌లో ఎఫ్‌టీవో జనరేట్ చేశారని తెలిపారు. నిర్మల్ పంచాయతీ రాజ్ కార్యాలయంలో తప్పిదం వల్లే ఎడ్‌బిడ్ సంఘటన జరిగిందని ఆయన పేర్కొన్నారు. పంచాయతీ రాజ్ అధి కారుల విన్నపం మేరకు ఎడ్‌బిడ్‌లో సీసీ రోడ్డు ప్రారంభించినట్లు చెప్పారు. కలెక్టర్ ఆదేశాలతో సీసీ రోడ్డు ఆపి వేసిన మాట వాస్తవం అన్నారు. కావాలని కొంతమంది నాయ కులు సోషల్ మీడియాలో, స్థానికంగా నాపై అభాండాలు వేయటం తగదన్నారు.

ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి కృషి

భైంసా, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): ప్రణాళికబద్ధమైన విధానాల ద్వారా ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంక్షేమానికి, ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బాధ్యతాయుతతో కృషి చేస్తానని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగన్న పేర్కొన్నారు. ఆదివారం భైంసా సంఘ భవనంలో జరిగిన భైంసా యూనిట్ నూతన కార్యవర్గ ఎన్నికల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.పెన్షన్, వైద్య సదుపాయాలు, రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌తో పాటు సంఘ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరింప చేసేందుకు చిత్తశుద్ధితో పాటుపడుతానని వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం భైంసా యూనిట్ కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. అధ్యక్షులుగా నాగ్‌నాథ్, ప్రధాన కార్యదర్శిగా ఎస్.భాస్కర్‌రావ్, కోశాధికారిగా మోయినోద్దీన్, అసోసియేట్ అధ్యక్షులుగా ఎస్.మానిక్‌రావ్, ఉపాధ్యక్షులుగా వినాయక్‌రావ్, సి.నారాయణ, కార్యనిర్వాహణ కార్యదర్శిగా వెంకట్‌రావ్, సంయుక్త కార్యదర్శిగా నాందేవ్, ప్రచార కార్యదర్శిగా ఎస్.రాజారెడ్డిలతో పాటు సభ్యుల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. నూతన కార్యవర్గ ప్రతినిధులకు సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంసీ లింగన్న ప్రమాణ స్వీకారం నిర్వహింప చేశారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ



వేలిముద్రలను సేకరిస్తున్న క్లూస్ టీమ్

భైంసా, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కేంద్రమైన భైంసాలోని సాయినగర్ కాలనీ పరిధిలో తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ ఘటన ఆదివారం వెలుగు చూసింది. ఇంటి తాళం పగులకొట్టి లోనికి ప్రవేశించిన దొంగలు బీరువా తెరిచి అందులోని నగదు, బంగారు, వెండి అభరణాలను అపహరించుకపోయారు. బాధితులు తెలిపిన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కాలనీ పరిధిలోని గోపాల్ పాటిల్ అనే వ్యక్తి ఇంట్లో మహారాష్ట్రలోని దివిషి గ్రామానికి చెందిన మారుతి అద్దెకుంటున్నాడు. నాలుగు రోజుల క్రితం మారుతి ఇంటికి తాళం వేసి స్వగ్రామానికి వెళ్లాడు. అయితే ఆదివారం కాలనీ యజమానులు వినాయక చవితి చందా కోసం మారుతి ఇంటికి వెళ్లారు. తలుపులు తెరచి ఉండటంతో పరిశీలించగా చోరీ జరిగినట్లుగా భావించారు. వెంటనే స్వగ్రామంలోనున్న మారుతికి సంబంధిత సమాచారం అందించారు. చోరీ ఘటనపై పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సాయంత్రం వేళలో క్లూస్ టీం చోరీ జరిగిన ఇంటికి వెళ్లి ఆధారాలను సేకరించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

యువకుడి అదృశ్యం

దస్తురాబాద్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని గొడిసిర్యాల గ్రామానికి చెందిన ఓ యువకుడు అదృశ్యమైనట్లు ఎస్సై సాయి కుమార్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన రత్నాల రాజేష్(25) బుధవారం మంచిర్యాల జిల్లా జాన్నరంలో పని ఉందని చెప్పి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు, బంధువులు, తెలిసిన వారి ఇళ్లల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. అతను ఇంటి నుండి బయలుదేరినప్పుడు ఆకుపచ్చ రంగు చొక్కా, బూడిద రంగు నైట్ ప్యాంట్ ధరించినట్లు తెలిపారు. ఆదివారం అతని తండ్రి రాజన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గణేష్ మండప నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలి

దస్తురాబాద్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మండప నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్సై సాయి కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాలను సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేసి, రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. పండగను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు.

పెండింగ్ చలాన్‌లు వెంటనే చెల్లించాలి

కుంటాల, ఆగస్టు, 24 : (ఆంధ్రజ్యోతి) : ద్విచక్ర, నాలుగు చక్రాల వాహన చోదకులు తమ వాహనాలపై ఉన్న పెండింగ్ చలాన్‌ల డబ్బులను వెంటనే చెల్లించాలని ఏఎస్ఐ జీవన్ రావు అన్నారు. ఆదివారం భైంసా - నిర్మల్ జాతీయ రహదారిపై కల్లూరు గ్రామ సమీపంలో ఆయన వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహనాలు, నాలుగు చక్రాల వాహనాలను ఆపి వాటి నెంబర్ల ఆధారంగా పెండింగ్ చలాన్‌లను ఆన్‌లైన్ పరిశీలించారు. ఏదేని వాహనంపై చలాన్‌లు పెండింగ్‌లో ఉంటే వారిని డబ్బులు ఆన్‌లైన్ పద్ధతి ద్వారా చెల్లించాలని ఆదేశించారు. వాహన చోదకులు తమ తమ వాహనాల అన్ని రకాల పత్రాలను రోడ్డుపై ప్రయాణిస్తున్న సమయంలో కలిగి ఉండాలని, నిబంధనలు అతిక్రమిస్తే ఎంత టివారైనా కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న కుంటాల పోలీసులు

మున్నూరుకాపు కార్యవర్గానికి సన్మానం

తానూర్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని బేల్‌తరోడా గ్రామంలో ఇటీవల నూతనంగా ఎన్నికయిన మున్నూర్‌కాపు సంఘం కార్యవర్గానికి ఆదివారం ముథోల్ నియోజక వర్గ అధ్యక్షులు రోళ్ల రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బేల్‌తరోడా గ్రామ మున్నూర్‌కాపు సంఘం కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం సంతోషమైన విషయం అన్నారు. కాపులందరూ ఏకతాటిపైకి వచ్చి అందరూ కలిసిమెలసి ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల మున్నూర్‌కాపు సంఘం అధ్యక్షులు పోశెట్టి, ఉపాధ్యక్షులు రాజు, ప్రధాన కార్యదర్శి సంతోష్, బేల్‌తరోడా సంఘం ప్రతినిధులు, తదితరులున్నారు.

మోడల్ స్కూల్, కేజీబీవీ టీచర్ల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని వినతి



ఎమ్మెల్సీకి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

ముథోల్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : విద్యారంగంలో సేవలు అందిస్తూ వేతనాలు ఉద్యోగ భద్రత విషయంలో వివక్షకు గురవుతున్న ఉపాధ్యాయ వర్గాలకు సరైన న్యాయం చేసే విధంగా ప్రాతినిధ్యం వహించాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్యకు హైదరాబాద్‌లో తపస్ నిర్మల్ జిల్లా శాఖ తరపున వినతి పత్రం అందించారు. ముఖ్యంగా మోడల్ స్కూళ్లలో ఉపాధ్యాయులుగా నియుక్తి కాబడి సుదీర్ఘకాలంగా పని చేస్తున్న మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా రెగ్యులర్ వేతనాలు అందేలా సమస్య సత్వరం పరిష్కారమయ్యేలా కృషి చేయాలని కోరారు. అలాగే కేజీబీవీలలో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత, రెగ్యులరైజేషన్, టైం స్కేల్ ఇచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, పలు ఉపాధ్యాయ సమస్యలపై శాసన మండలిలో గళమెత్తాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని తపస్ రాష్ట్రస్థాయి సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు మల్కా కొమరయ్య విన్నవించి వినతి పత్రం అందజేసినట్లు నిర్మల్ జిల్లా తపస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నవీన్ కుమార్, సుదర్శన్‌లు తెలిపారు.

సత్యసాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

సారంగాపూర్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : మండలంలో గల సత్యసాయినగర్‌లో ఆదివారం సత్యసాయి సేవాసంస్థ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్యులు వ్యాధి గ్రాస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు ఆటల పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితి సభ్యులు ఉన్నారు.

కుక్కదాడిలో చిన్నారికి గాయాలు



గాయపడిన చిన్నారి

దస్తూరాబాద్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): పిచ్చికుక్కల భారిన పడి ఓ బాలిక తీవ్రంగా గాయపడింది. మండల కేంద్రంలోని వీధుల్లో సంచరిస్తున్న పిచ్చి కుక్కలు ఆదివారం ఇంటి బయట ఆడుకుంటూ వెళుతున్న ఓ ఆరేళ్ల బాలికపై దాడి చేశాయి. దాడిలో వీపు భాగంలో గాయాలు అయ్యాయి. కుటుంబసభ్యులు ఆమెను జిల్లా కేం ద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు బాలికకు చికిత్స అందించి రేబిస్ టీకాలు వేశారు. కుక్కల బెడదను తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఫొటో న్యూస్

పల్లె రోడ్డుకు పచ్చలహారం


ఆహ్లాదం పంచుతున్న బన్సపల్లి రహదారి


కనువిందు చేస్తున్న కదిలె రోడ్డు

» ఆహ్లాదం పంచుతున్న రహదారులు

దిలావర్‌పూర్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : పల్లెలు పచ్చదనంతో కళకళలాడుతున్నా యి. హరిత హారంలో భాగంగా నాటిన మొక్కలు చె ట్లయ్యి ఆహ్లాదం పంచుతున్నాయి. గ్రామానికి వచ్చే అతిథులను పచ్చదనం నిండిన మోముతో పలకరిస్తున్నాయి. పచ్చని స్వాగత తరోణాలై అతిథులను ఆహ్వానిస్తున్నాయి.


పాత తహసీల్దార్ కార్యాలయం

ఎన్నికల అధికారి కార్యాలయంలో

వసతులు లేక ఇబ్బందులు

బోథ్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గ కేంద్రమైన బోథ్‌లో తహసీల్దార్ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో గత ఏడాది ఎన్నికల సమయంలో ఆవసన దశలో ఉన్న తహసీల్దార్ కార్యాలయం ఎప్పుడు కూలుతుందోనని ఎన్నికల అధికారి కార్యాలయం లోనికి మార్చారు. దీంతో సిబ్బందికి పాత భవనం ఎప్పుడు కూలిపోతుందోనన్న భయం విడిపోయిన కొత్త భవనంలో సరికొత్త సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. విధులు నిర్వహించే సిబ్బందికి గదులు లేకపోగా రాకపోకలు సాగించే ప్రజల తాకిడితో పనులు చేయలేకపోతున్నారు.

● **వసతులు లేవు**

నూతన భవన్‌లో వసతులు లేకపోవడంతో విధులు నిర్వహించే సిబ్బంది ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నికల అధికారి కార్యాలయంలో ప్రస్తుతం తహసీల్దార్ విధులు నిర్వహిస్తుండగా సిబ్బంది బయట ఓపెన్ హాల్‌లో ఇది నిర్వహిస్తున్నారు. విధులు నిర్వహించే సిబ్బందికి మూత్రశాల లేక పోవడంతో సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ముఖ్యంగా మహిళ ఉద్యోగుల ఇబ్బందులు ఎవరికి చెప్పుకోలేకపోతున్నారు. అంతేగాక మరుగుదొడ్లు లేక ఇబ్బందికరంగా మారింది. వివిధ పనుల నిమిత్తం తహసీల్దార్ కార్యాలయానికి వచ్చేవారికి మూత్రశాల లేకపోవడంతో ఇబ్బంది పడాల్సి వస్తుందని అంటున్నారు. తహసీల్దార్ విధులు నిర్వహించే కార్యాలయంలో మూత్రశాల ఉంది. మిగతా సిబ్బందికి కనీస వసతులు లేవు.

● **జిల్లా అధికారులు దృష్టి సారించాలి**

నియోజకవర్గ కేంద్రమైన బోథ్‌లో ఉన్న రెవెన్యూ కార్యాలయం ఎన్నికల అధికారి పాత కార్యాలయం స్థానంలో నూతనంగా కార్యాలయాన్ని నిర్మించాల్సిన అవసరం ఉంది. మరోవైపు కార్యాలయానికి వచ్చి పోయే వారికి విధులు నిర్వహించే సిబ్బందికి మూత్రశాలలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. కావాల్సినంత స్థలం ఉన్న మూత్రశాల లేకపోవడంతో వచ్చిన వారికి ఉద్యోగులకు తిప్పలు తప్పడం లేదు.

ఘనంగా తీజ్ ఉత్సవాలు


తీజ్ బుట్టలతో ఊరేగింపు నిర్వహిస్తున్న బంజారా యువతులు

దిలావర్‌పూర్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): బంజారాల సంప్రదాయ పండుగ తీజ్‌ను కాల్వ తండాలో తొమ్మిది రోజులుగా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. తీజ్ బుట్టలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిదో రోజైన ఆదివారం 'తీజ్ తోడేరో దాడో'ను పురస్కరించుకొని బంజారా యువతులు తాము తొమ్మిది రోజులపాటు నియమ నిష్ఠలతో పూజించిన తీజ్ బుట్టలను తలపై పెట్టుకుని డీజే బంజారా పాటలకు అనుగుణంగా స్టెప్పులేశారు. సంప్రదాయ నృత్యాలు చేస్తూ శోభాయాత్రకు రక్తి కట్టించారు. వావ్ తీజ్.. అని మెచ్చుకునేలా బంజారా యువతులు నృత్యాలు చేస్తూ ముందుకు సాగి ఊరేగింపుకు మరింత శోభను సంతరింపజేశారు. కాల్వ తండా నుంచి మూడు కిలో మీటర్ల దూరంలో ఉన్న చిట్యాల వద్ద స్వర్ణ వాగు వరకు ఊరేగింపు నిర్వహించారు. వాగు వద్ద మరోసారి తీజ్ బుట్టలకు పూజలు నిర్వహించి వాగు నీటిలో నిమజ్జనం చేశారు. కాగా దిలావర్‌పూర్ మహిళా పోలీసులు తీజ్ ఊరేగింపుకు భద్రత కల్పించారు. తొమ్మిది రోజుల పాటు సాగిన పండుగ ఉత్సవాలు తీజ్ బుట్టల నిమజ్జనంతో ముగిసినట్లు బంజారా పెద్దలు ప్రకటించారు.


అంజనీ తండాలో తీజ్ ఉత్సవాలు నిర్వహిస్తున్న దృశ్యం

నర్సాపూర్(జి): మండలంలోని అంజనీ తండా గ్రా మంలో తీజ్ ఉత్సవాలను మహిళలు, యువతులు అత్యంత ఉత్సాహంగా ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామం పండుగ వాతావరణంతో కళకళలాడింది. సంప్రదాయ పద్ధతుల్లో పూజలు చేసి, మహిళలు తమ కుటుంబాల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ ఉత్సవాల్లో భాగంగా మహిళలు, యువతులు రంగు రం గుల దుస్తులు ధరించి, కోలాటాలు, నృత్యాలతో సందడి చేశారు. వారి డ్యాన్సులు, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించేందుకు గ్రామస్థులు, పెద్దలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సై గణేష్ మాట్లాడుతూ ఇలాంటి పం డుగలు మన సంస్కృతి, సం ప్రదాయాలను భావితరాలకు అందించేందుకు తోడ్పడతాయని అన్నారు. గ్రామస్థులందరూ కలసిమెలసి పండుగను జరుపుకోవడం అభినందనీయమని ఆయన కొనియాడారు. తీజ్ ఉత్సవాలను విజయవంతం చేసిన మహిళలకు సహకరించిన గ్రామ పెద్దలకు గ్రామస్థులందరూ ధన్యవాదాలు తెలిపారు. ఈ పండుగ అంజనీ తండా గ్రామంలో ఉత్సాహాన్ని, ఆనందాన్ని నింపిందని గ్రామస్థులు పేర్కొన్నారు.

లక్షలు వెచ్చించారు.. లక్షణంగా వదిలారు!

» నిరుపయోగంగా మారిన ప్రభుత్వ భవనాలు

» వినియోగంలోకి తేవాలని కోరుతున్న స్థానికులు


నిరుపయోగంగా మారిన ప్రభుత్వ భవనం

సారంగాపూర్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ భవనాలు ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ వినియోగంలో అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం విమర్శలకు తావిస్తుంది. ఇందుకు సారంగాపూర్ మండల కేంద్రంలో గత ప్రభుత్వం ఇరిగేషన్ భవనం ఇందిరమ్మ నమూన భవనం, పాత పాటు ఇతర భవనాలు నిర్మించారు. ఈ భవనాలలో విధులను నిర్వహించారు. ఈ భవనాలు నిరుపయోగం ఉండడంతో పిచ్చి మొక్కలతో దర్శనమిస్తున్నాయి.

● **అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా..**

ఈ నిరుపయోగంగా ఉన్నటువంటి భవనాల సంబంధిత అధికారులు కన్నీటి కూడా చూడక పోవడంతో భవనాల తలుపులు చోరికి గురయ్యాయని స్థానికులు పేర్కొంటున్నారు. రాత్రి సమయంలో అసాంఘిక కార్యకలపాలాలకు అడ్డాగా మారాయని అంటున్నారు. ఇప్పటికయిన ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ భవనాలపై దృష్టి సారించి వినియోగంలోకి తేవాల్సిన అవసరం ఎంతయిన ఉందంటున్నారు.

● **వినియోగంలోకి తేవాలి: గంగన్న**



సారంగాపూర్ మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్నటువంటి భవనాలకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలి. ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారుల చొరవ తీసుకోవాలి. భవనాలను నిరుపయోగంగా వదిలేస్తే అన్యాక్రాంతమయ్యే ప్రమాదం ఉంది.



● **అధికారుల దృష్టికి తీసుకెళ్తాం: భీమలింగం**

మండల కేంద్రంలో నిరుపయోగంగా ఉన్నటువంటి భవనాలను వినియోగంలోకి తీసుకువచ్చేలా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వ భవనాలలో సంబంధిత కార్యకలాపాలు కొనసాగేలా అధికారులు చర్యలు తీసుకొనేందుకు అధికారులను వేడుకుంటాం.

మట్టి ప్రతిమలే మేలు

» పర్యావరణానికి శ్రీరామ రక్ష

» మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించి పూజిస్తేనే పరిపూర్ణ ఫలం

» రసాయనాలతో నిమజ్జనం చేస్తే చెరువులు,వాగులు కలుషితం

భైంసా, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి) : హిందువులు ఆదరించే ముక్కోటి దేవతల్లో మొదట పూజలందుకునేది గణనాథుడని అందరికీ తెలిసిన విషయమే. ప్రతి యేటా వినాయక చవితి రోజు అనేక రూపాల్లో, అవతారాల్లో ఉన్న గణేష్ విగ్రహాలను వాడవాడన ప్రతిష్ఠించుకొని పూజలు చేయడం ఆనవాయితీ. అయితే ప్రస్తుత కాలంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్(పీఓపీ)తో చేసిన విగ్రహాలకు ఆకట్టుకునే విధంగా రంగులద్ది విక్రయిస్తున్నారు. వినాయక ఉత్సవాల్లో మండపాలు ఏర్పాటుచేసిన వారు సైతం పోటాపోటీన పీఓపీతో ఏర్పాటుచేసిన ఎత్తైన విగ్రహాలను ప్రతిష్ఠిస్తున్నారు. రంగుల్లేకుండా మామూలుగా కనిపించే మట్టి విగ్రహాలపై మక్కువ చూపడం లేదు. పర్యావరణానికి హాని కలిగించే పీఓపీ కన్నా భక్తికి మారు రూపంగా కనిపించే మట్టి ప్రతిమలను ప్రతిష్ఠించడమే మంచిదని శాస్త్రాలు వెల్లడిస్తున్నట్లు పండితులు పేర్కొంటున్నారు.


ఇళ్లలో ప్రతిష్ఠించేందుకు సిద్ధం చేసిన మట్టి గణపతులు

● **పీఓపీతో పర్యావరణానికి హాని**

పీఓపీతో విగ్రహాల తయారీ సులభంగా ఉండడం, అనేక రూపాలతో అందంగా మలచే సౌకర్యం, వేగంగా రూపొందించే సౌలభ్యం ఉండడం చేత ఇవి ఎ క్కువగా తయారవుతున్నాయి. విగ్రహాల తయారీలో నైపుణ్యం ఉన్న రాజస్థాన్ వాసులు మన ప్రాంతానికి వచ్చి ఉపాధి పొందడంతో పాటు భారీగా వినాయక ప్రతిమలను తయారుచేస్తున్నారు. అయితే పీఓపీతో త యారు చేసిన గణనాథుడి విగ్రహాలు నీ టితో అంత తొందరగా కరగవు. కరిగిన తర్వాత తీవ్ర నీటి కాలుష్యం ఏర్పడి మానవ శరీరంపై ప్రభావం చూపుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ప్రతిమలు అందంగా ఉండాలని ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో పాటు రకరకాల రసాయనాలను వాడుతుండడంతో నిమజ్జనం అనంతరం చెరువులు, కుంటలు వ్యర్థాలతో నిండిపోతున్నాయి. ఇది జల సంపదపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పర్యావరణ రక్షణపై ఇప్పుడిప్పుడే అవగాహన పెరుగుతున్న తరుణంలో అందరూ మట్టి ప్రతిమలనే ప్రతిష్ఠించాలని కోరుకుందాం.

● **మట్టి ప్రతిమలనే పూజిద్దాం..**

మట్టితో చేసిన విగ్రహాలు పర్యావరణ రక్షణకు దోహదం చేస్తాయి. నాలుగు దశాబ్దాల క్రితం ఊరంతటా ఒకే విగ్రహాన్ని ప్రతిష్ఠించే వారు. అది కూడా బంక మట్టితో తయారుచేసిన ప్రతిమనే నెలకొల్పి మూడు లేదా ఐదు రోజులు పూజలు చేసి ఆ ఊరి చెరువులో నిమజ్జనం చేసేవారు. తద్వారా మట్టి త్వరగా కరిగిపోయేది. చెరువులో ఒండ్రు మట్టి ఉండడం వల్ల భూగర్భజలం పెరిగే అవకాశాలు ఎక్కువ. ప్రస్తుతం మన జిల్లాలో వేల సంఖ్యలో విగ్రహాలు ప్రతిష్ఠిస్తున్నారు.


మట్టి గణపతి

● **మట్టి విగ్రహాలే ఎందుకంటే.. ?**

రసాయనాలతో తయారుచేసిన విగ్రహాల వల్ల నీటి, వాయు కాలుష్యం ఏర్పడుతుంది. మట్టి విగ్రహాలు అయితే తొందరగా నీటిలో కరిగిపోతాయి. మట్టిలోంచే సకల ప్రాణులు, సంపదలు వచ్చాయని పూర్వీకులు చెప్పుకుంటారు. అసలు వినాయకుడు పుట్టిందే పార్వతీదేవి మేని నలుగు మట్టి నుంచే కదా. అందుకే ఆయన విగ్రహాన్ని మట్టితో చేయాలి.

బండరాయి కింద వెలసిన విఘ్నేశ్వరుడు

» ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేసిన గ్రామస్థులు

» గ్రామస్థులంతా గుట్టపై వెలసిన గణనాథుడికి పూజలు

భైంసా రూరల్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): భైంసా మండలంలోని కోతుల్‌గాం గ్రామంలో ఆదివారం గుట్టపై బండరాయి కింద వెలసిన గణనాథుడికి కోతుల్‌గాం గ్రామంలో పుట్టింటి ఆడపడుచులు హారతులతో శోభాయాత్రగా వెళ్లి పూజలు నిర్వహించారు. డప్పుల బాజాలతో కొండపై వెలసిన విఘ్నేశ్వరుడికి వేద పండితులతో పూజలు నిర్వహించారు. కోతుల్‌గాం గ్రామానికి చెందిన మేకల కాపరి సురేష్ మేకలు కాస్తుండగా భారీ వర్షంలో గుట్టపై బండరాయి కింద విఘ్నేశ్వరుడి రూపంలో చిన్న రాయి కనిపించింది. విఘ్నేశ్వర రూపంలో కనిపించిన రాయిని గురించి గ్రామ పెద్దలకు సమాచారం అందించారు. గ్రామస్థులంతా చిన్న, పెద్ద, ధనిక, పేద, కులం, మతం తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా గణనాథుడికి ఆలయ నిర్మాణానికి గ్రామస్థులు భూమి పూజ చేశారు.


కోతుల్‌గాంలో గణనాథుడికి పూజలు చేస్తున్న దృశ్యం

వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి గ్రామ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. మా గ్రామంలో వెలసిన గణనాథుడికి సుఖ సంతోషాలతో పాడి పంటలతో వెదజల్లాలని గ్రామస్థులు పూజలు చేశారు.

క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలి

» సిర్పూరు ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు

» రాష్ట్ర స్థాయిలో విజేతలుగా వరంగల్, ఆదిలాబాద్ జట్లు


ఛాంపియన్ షిప్ సాధించిన ఆదిలాబాద్ బాలికల జట్టు

రెబ్బెన, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులు జాతీయ స్థాయిలో ప్రతిభ చాటి రాష్ట్రానికి పేరు తీసుకరావాలని ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. రెబ్బెన మండలం గోలేటి టౌన్ షిప్‌లోని సింగరేణి క్రీడా మైదానంలో ఈ నెల 23, 24 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీలు ఆదివారం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గోలేటి టౌన్ షిప్ జిల్లాలోనే పలు క్రీడలకు, క్రీడాకారులకు నిలయంగా మారిందన్నారు. ఇక్కడి క్రీడా సంఘాల నాయకులు క్రీడా స్ఫూర్తితో విద్యార్థులను ఉత్తమ క్రీడాకారుకు తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. సింగరేణి యాజమాన్యం సహాయ సహకారాలు కూడా క్రీడాకారులకు అందిస్తున్నదని చెప్పారు. దీంతో పలువురు క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణించడమే కాకుండా అంతర్జాతీయ పోటీల్లో కూడా ప్రతిభ కనబర్చడం అభినందనీయమన్నారు. తరుచూ క్రీడా పోటీలను నిర్వహించడం ద్వారా క్రీడాకారుల్లో నైపుణ్యాన్ని వెలికి తీయవచ్చన్నారు. క్రీడాకారుకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్ సౌకర్యాలున్నాయని, వాటిని క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జరిగిన పోటీల్లో బాలుర విభాగంలో వరంగల్ జట్టు ప్రథమ బహుమతి పొందగా, రంగారెడ్డి జట్టు ద్వితీయ బహుమతిని అందుకుంది. బాలికల విభాగంలో ఆదిలాబాద్ జట్టు ప్రథమ బ హుమతి పొందగా, వరంగల్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా జీఎం విజయభాస్కర్ రెడ్డి, బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ రావు, రాష్ట్ర కార్యదర్శి ఆర్.నారాయ ణ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎస్.తిరుపతి, షార్ప్ స్టార్ సెక్రటరి ఎం.వెంకటేశ్వర్లు ఎం.మాధవి, దుర్గయ్య, వెంకటరమణ, శ్రీనివాస్, రాజన్న, ఎ రవీందర్ గౌడ్, భాస్కర్ మల్లేష్, ఎం వెంకటేశ్వర్లు, బయ్యన్న, మాదిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సర్కార్ దవాఖానాపై రాజకీయ గ్రహణం

» సెలవుపై వెళ్తున్న వైద్యులు

» ఉన్న వైద్యులకు డిప్యూటేషన్

» సిబ్బంది ఇష్టారాజ్యం

» రోజురోజుకు పెరుగుతున్న రోగుల ఆగడాలు

బోథ్, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): బోథ్ నియోజకవర్గ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిపై గత రెండు నెలల కాలంగా రాజకీయ గ్రహణం పట్టుకున్నట్లు ఉందని మండల ప్రజలు వాపోతున్నారు. వచ్చిన వైద్యులు విధులు నిర్వహించకుండా తిరిగి వెళ్లేందుకు సిద్ధమయ్యారు.

● **ఇరువురు వైద్యులు ఉన్నత చదువుల కోసం..**

ఆసుపత్రిలో విధులు నిర్వహించేందుకు వచ్చిన సివిల్ అసిస్టెంట్ సర్జన్ అయినా డాక్టర్ షబరీరామ్, డాక్టర్ సురక్షలు రాజీనామాలు చేసి ఉన్నత చదువుల కోసం తరలి వెళ్తున్నారు. దీంతో ఆస్పత్రిలో వైద్యుల కొరత ఏర్పడుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. ప్రతిరోజు 300 వరకు అవుట్ పేషెంట్లు ఆసుపత్రికి వస్తున్నారు. అయితే ఇంతమందికి వైద్య సేవలు అందించడం ఉన్న ఒకరిద్దరు డాక్టర్లతో సాధ్యపడడం లేదని అంటున్నారు.


డాక్టర్‌తో వాగ్వాదానికి దిగుతున్న రోగి (ఫైల్)

● **నోటీసులు ఇవ్వకుండానే వైద్యునికి నార్నూర్ ఆసుపత్రికి డిప్యూటేషన్**

బోథ్ మండల కేంద్రానికి చెందిన యువ వైద్యుడు డాక్టర్ మితిలేశును నార్నూర్ మండల కేంద్రంలోని ఆసుపత్రికి డిప్యూటేషన్‌పై పంపించడం జరిగింది. అయితే ఈ విషయమై డాక్టర్ మితిలేష్‌ను వివరణ అడగగా నన్ను ఎందుకు డిప్యూటేషన్ వేశారు. తనకే తెలియదని పేర్కొనడం జరిగింది. దీని వెనుక కొంతమంది వ్యక్తుల ప్రభావం ఉన్నట్లు స్థానికులు అంటున్నారు.


ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చిన వ్యాధిగ్రస్థులు

● **సిబ్బంది ఓవర్ యాక్షన్**

ఆస్పత్రిలో విధులు నిర్వహించే కొంతమంది క్రింది స్థాయి సిబ్బంది రోగుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఈ విషయమై ఇటీవల జిల్లా కలెక్టర్ దృష్టికి రావడంతో జిల్లా వైద్యాధికారి ఆసుపత్రికి వచ్చి విచారణ సైతం చేపట్టారు. రోగులతో మర్యాదగా ప్రవర్తించాలని సిబ్బందికి సూచించారు. లేకుంటే వేటు తప్పదని ఆయన హెచ్చరించి వెళ్లారు. విధులకు సకాలంలో రాకుండా వచ్చిన రోగులతో మాట్లాడకుండా వెళ్లే సిబ్బంది పైన చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

● డిప్యూటేషన్ రద్దుకు కలెక్టర్‌ను కోరాం బోథ్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న యువ డాక్టర్ మితిలేష్ డిప్యూటేషన్‌ను రద్దు చేయాలని స్థానికుల నుంచి ఒత్తిడి పెరిగి పోవడంతో వైద్యాధికారులు ఆలోచనలు


బోథ్ ఆస్పత్రి

పడ్డారు. డిప్యూటేషన్ రద్దుచేసి తిరిగి ఆయనను స్థానికంగానే ఉంచాలని నిర్ణయానికి వచ్చినట్లు ఓ అధికారి పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం రోగులకు ఆస్పత్రిలో ఇరువురు వైద్యులు మాత్రమే వైద్యం చేస్తున్నారు. డాక్టర్ నాగరాజ్, లావణ్యలు విధులు నిర్వహిస్తుండగా అత్యవసర సెలవుపై వెళ్తే వైద్యం అందదని అంటున్నారు.

● **ఆస్పత్రిలో హంగామా సృష్టిస్తున్న రోగులు**

కొంతమంది రోగులు రాత్రి పూట మద్యం తాగి వచ్చి ఆసుపత్రిలో హంగామా సృష్టిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ఇటీవల ఓ రోగి ఆసుపత్రిలో సిబ్బందిపై దాడికి ప్రయత్నించగా మరికొంతమంది రోగులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. దీంతో సి బ్బంది రాత్రిపూట భయం భయంగా విధులు నిర్వహిస్తున్నట్లు వాపోతున్నారు. పోలీసు అధికారులు సెక్యూరిటీని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి
andhrajyothy.com
ఆదివారం ఉష్ణోగ్రత గరిష్ఠం 32.5, కనిష్ఠం 23.7

ఆదిలాబాద్
జిల్లా వార్తలు
5
సోమవారం 25 ఆగస్టు 2025


బీర్సాయిపేట్‌లో పునాదుల్లో ఉన్న ఇందిరమ్మ ఇల్లు పనులు


నాగోబా దేవతను దర్శించుకున్న ఎస్పీ అఖిల్ మహాజన్

నాగోబాను దర్శించుకున్న ఎస్పీ అఖిల్ మహాజన్ దంపతులు

ఇంద్రవెల్లి, ఆగస్టు 24 (ఆంధ్రజ్యోతి): ఆదివాసీల ఆరాధ్యదైవం కేస్లాపూర్ నాగోబా ఆలయంలో ఆదివారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ దంపతులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మెస్రం వంశీయులు ఎస్పీ దంపతులకు శాలువాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా నాగోబా ఆలయ చరిత్ర, నాగోబా జాతర నిర్వహణ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ మడావి ప్రసాద్, ఎస్సై ఇ.సాయన్న, మెస్రం వంశీయులు మెస్రం వెంకట్‌రావు, ఆనంద్‌రావు, శేఖు, తదితరులు ఉన్నారు.

నేడు ఇందిరమ్మ ఇళ్ల పత్రాల పంపిణీ

ఉట్నూర్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇందిరమ్మ లబ్ధిదారులకు సోమవారం ఉట్నూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే వెడ్మబొజ్జుపటేల్ చేతుల మీదుగా పంపిణీ చేయనున్నామని ఎంపీడీవో రాంప్రసాద్ తెలిపారు. మండల కేంద్రంలోని కొమురంభీం ప్రాంగణంలో ఉన్న పీఎంఆర్సీ సమావేశ మందిరంలో ఎమ్మెల్యే హాజరై లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు ఇవ్వడం జరుగుతుందని, లబ్ధిదారులు, కార్యదర్శులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని కోరారు.

ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలి

ఆదిలాబాద్ టౌన్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): ఉద్యోగ, ఉపాధ్యాయుల పట్ల శాపంగా మారిన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి.. ఓపీఎస్ విధానాన్ని అమలు చేయించడమే పీఆర్‌టీయూ తెలంగాణ ప్రధాన లక్ష్యమని యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆడె నూర్‌సింగ్, నర్రా నవీన్ యాదవ్ తెలిపారు. యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద జరిగిన విరమణ దీక్ష కార్యక్రమంలో పాల్గొని తమ డిమాండ్లను వెల్లడించారు. సీపీఎస్ విధానం వల్ల జరుగుతున్న నష్టాలను ఈ సందర్భంగా నేతలు వివరించారు. వెంటనే ఓపీఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు దాసరి బాబన్న, పండిత పరిషత్ రాష్ట్ర కార్యదర్శి వివేక్ భవానీ, మడావి కొండూ, తదితరులు పాల్గొన్నారు.


సుద్దగూడలో బేస్మెంట్ స్థాయిలోనే ఉన్న ఇందిరమ్మ ఇల్లు పనులు



ఇందిరమ్మ ఇళ్లకు.. ఇసుక కొరత

- ఉట్నూర్ ఏజెన్సీలో మొదటి దఫాలో మంజూరైన తొమ్మిది వేల ఇందిరమ్మ ఇళ్లు
- ముందుకు సాగని నిర్మాణ పనులు
- కాంట్రాక్టర్ల రంగ ప్రవేశం
- వేధిస్తున్న కూలీలు, మేస్త్రీల కొరత
- రూ.5 లక్షల వ్యయంతో ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు పూర్తి అయ్యేనా?!

ఉట్నూర్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఉట్నూర్ ఏజెన్సీలో ఇసుక కొరత ఏర్పడింది. ఇల్లు లేని పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇల్లు ప్రభుత్వం మంజూరు చేస్తుంది. జిల్లా, మండల రిషత్ అధికారుల ఆధ్వర్యంలో శాసనసభ్యుల కనుసన్నలలో భూమి పూజలు చేస్తూ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభిస్తున్నారు. పనులు ప్రారంభించినప్పటికీ.. ఉమ్మడి జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న సిరికొండ, ఇంద్రవెల్లి, ఉట్నూర్, నార్నూర్, జైనూర్, సిర్పూర్(యూ), లింగాపూర్ మండలాలకు ప్రభుత్వం మంజూరు చేసినా.. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు నత్త నడకన నడుస్తున్నాయి. ఇళ్ల నిర్మాణ పనులు పూర్తికావడానికి ముఖ్యమైన ఇసుక ఏజెన్సీ ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో పాటు ఎటు చూసినా అటవి ప్రాంతం ఉండడంతో అడవుల్లోని ఇసుకను బయటకు తేనియకుండా అటవీ శాఖ అధికారులు అడ్డుకుంటున్నారు. మరోవైపు జిల్లాలోని బేల ఇసుక క్వారీ, చెన్నూర్ ప్రాంతంలోని ఇసుక క్వారీలో నుంచి ఇసుక రవాణా చేయడం ఇబ్బందిగా మారడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. కొంత మంది వ్యాపారులు ట్రాక్టర్ ఇసుక ధర రూ.నాలుగు వేలు ఉండగా.. ఇందిరమ్మ ఇళ్ల పుణ్యమా అంటూ ఇసు క ధరను అమాంతంగా పెంచేశారు. రూ.5000 నుంచి రూ.6000 వరకు ఇసుక ధర ఉండడంతో పనులు వేగంగా జరగడం లేదు.

తొమ్మిది వేల గృహాలు మంజూరు

ఆదిలాబాద్ జిల్లాలో ప్రభుత్వం ముందుగా పైలెట్ గ్రామాల ఎంపికలో 2,132 గృహాలు మంజూరు చేయగా.. మొదటి విడతలో 6,955 ఇళ్లు మంజూరు చేసింది. ఇందులో 4,580 గృహాల పనులు ప్రారంభించారు. 70పైగా ఇళ్లు బేస్మెంట్ లెవల్‌లో ఉండగా, వంద వరకు రూఫ్ లెవల్‌లో, మరికొన్ని చోట్ల గోతులు తవ్వి కనిపిస్తున్నాయి.

ముందుకు సాగని పనులు

ఉట్నూర్ మండలంలోని బీర్సాయిపేట, చందూరి, సుద్దాగూడ, మత్తడిగూడ, ఉట్నూర్, షాంపూర్, ఉమ్రి, తదితర గ్రామాలలో ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించినా.. ముందుకు సాగడం లేదు. ఉట్నూర్ మండలం మత్తడి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలో 153 గృహాలు మంజూరు చేశారు. మత్తడిగూడ, సుద్ద గూడ గ్రామాలలో పనులు అంతంతమాత్రంగానే నడుస్తున్నాయి. బేస్మిట్లు నిర్మించిన వారికి అధికారులు రూ.లక్ష వంతున అందిస్తున్నప్పటికీ.. ముడి సరుకుల ధరలు పెరిగి పోతుండడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు.

కాంట్రాక్టర్ల ప్రవేశం

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పనులలో కాంట్రాక్టర్లు ప్రవేశించారు. పేద ప్రజలకు ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేయగా.. తమ వద్ద డబ్బులు లేని లబ్ధిదారులు కాంట్రాక్టర్లను ఆశ్రయిస్తున్నారు. వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులే కాంట్రాక్టర్లుగా అవతారం ఎత్తి లబ్ధిదారులను బేస్మెంట్ వరకు పని చేయాలంటూ వారితోనే వెట్టి చాకిరి చేయిస్తున్నారు. బేస్మెంట్‌కు కావాల్సిన ఇసుక, సిమెంట్, కంకర లాంటి ముడి సరుకులు అందించి ఒక మేస్త్రీని కేటాయిస్తున్నారు. పునాదులు తవ్వడంతో పాటు బేస్మిట్ వరకు ఇంటి లబ్ధిదారులు మాత్రమే పని చేసుకుని బేస్మెంట్ పూర్తి చేసి ఇస్తే పైన పనులన్నీ తమ కూలీల ద్వారా చేయిస్తామని చెప్పడంతో లబ్ధిదారులు తప్పని పరిస్థితుల్లో కూలీలుగా మారిపోతున్నారు.

కూలీలు, మేస్త్రీల కొరత

గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభం కావడంతో కూలీలతో పాటు మేస్త్రీలు కరువయ్యారు. ఒక్కో మేస్త్రీ మూడు ఇళ్లను ఒకేసారి నిర్మాణ పనులు చేపడుతుండడంతో వానాకాలంలో వ్యవసాయ పనులు ఉండడంతో కూలీలు లభించడం లేదు. ఫలితంగా ఇంటి నిర్మాణ పనులకు కూలీలు దొరకడం లేదు. గతంలో ఒక్కో రోజుకు రూ.500 కూలి ఉంటే.. ప్రస్తుతం రూ.800 చెల్లిస్తేనే పనులకు వస్తామని కూలీలు పేర్కొంటున్నారు.

రూ.5లక్షలకు ఇల్లు అయ్యేనా?!

ముడి సరుకుల ధరలతో పాటు మేస్త్రీలు, కూలీల ధరలు పెరిగి పోవడంతో ప్రభుత్వం కేటాయిస్తున్న రూ.5లక్షలకు ఇల్లు పూర్తి అయ్యేనా

(తరువాయి 6వ పేజీలో....)

కాంట్రాక్టరే నిర్మిస్తున్నారు..
: సిడాం లక్ష్మణ్, గిరిజనుడు, బీర్సాయిపేట్ కోలాంగూడ



ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను కాంట్రాక్టర్‌కు అప్పగించాం. పునాదుల పనులు మేమే చేస్తున్నాం. ముడి సరుకులు అందించి మేస్త్రీని అప్పగించడంతో తామే పనులు చేస్తున్నాం.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఇసుక కొరతను తీరుస్తాం
: వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్యే, ఖానాపూర్



ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావాల్సిన ఇసుకను అందించడానికి కృషి చేస్తున్నాం. ఏజెన్సీ ప్రాంతానికి బేల, చెన్నూర్, క్వారీలు దూరం కావడంతో ఏజెన్సీ ప్రాంతంలోని పట్టా భూముల్లో ఉన్న ఇసుకను ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కేటాయించాలని పరిశీలిస్తున్నాం. ఈ మేరకు రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి కూడా సహకరించేందుకు హామీ ఇచ్చారు.


జెండాను ఆవిష్కరిస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్

అన్నాబాహు సాఠే ఆశయ సాధనకు పాటు పడాలి : ముఖడే ఉత్తం

ఇంద్రవెల్లి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): సాహిత్య సామ్రాట్ అన్నాభావు సాఠే ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖడే ఉత్తం అన్నారు. ఆదివారం మండలంలోని దస్నాపూర్ గ్రామంలో సాహిత్య సామ్రాట్ అన్నాభావు సాఠే జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నాభావు సాఠే చేసిన సేవలు ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని, పేదల గుండెల్లో గూడుకట్టుకొని ఉన్నారని అన్నారు. వెనకబడిన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పటేల్ పొటులే పుండలిక్, అన్నాభావు సాఠే సంఘం నాయకులు నిధన్ పూరే గోవింద్, కాంబ్లే బాలరాజ్, మోతేవార్ సంభాజీ, కాంబ్లే ఉత్తం, సావంత్ లహుదాస్, సోమోరే నాగోరావు, తదితరులు పాల్గొన్నారు.

మద్యం అమ్మరాదని తీర్మానం

బీంపూర్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుబిడిలో ఆదివారం అక్రమ మద్యం, ఇసుక, అమ్మకూడదని అలాగే పేకాట ఆడరాదని తీర్మానం చేశారు. ఎవరైనా గ్రామస్తుల తీర్మానానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తే గ్రామస్తులంతా బీంపూర్ పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ చేస్తామని గ్రామస్థులు హెచ్చరించారు.

ప్రజావాణిపై ప్రజలకు అవగాహన

- కిసాన్ మిత్ర రాష్ట్ర కో ఆర్డినేటర్ హర్ష

తాంసి, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజావాణి కార్యక్రమంపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నట్లు కిసాన్ మిత్ర రాష్ట్ర కోఆర్డినేటర్ హర్ష అన్నారు. ఆదివారం మండల కేంద్రానికి వచ్చిన ఆయన ప్రజలకు ప్రజావాణిపై అవగాహన కల్పించారు. అంతేకాకుండా ఇప్పటి వరకు ప్రజావాణికి దరఖాస్తులు పెట్టితే ఎన్ని పరిష్కారం అయ్యాయో? అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా లబ్ధిదారులకు న్యాయం జరిగిందో లేదో వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి దగ్గర ఉండి సెల్‌ఫోన్‌లోనే దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కలుగుతుందన్నారు. ఈ విషయం తెలియక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని, ఇక నుంచి అలాంటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలి అన్నారు. పెట్టుకున్న దరఖాస్తును సంబంధిత శాఖ అధికారులు కనుక వెంటనే స్పందించకపోతే.. ఆ దరఖాస్తును జిల్లా కలెక్టర్ వద్దకు తీసుకుపోయేలా కూడా ఆప్షన్లు ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారుల ఇల్లలకు వెళ్లి వివరాలు సేకరించారు.


ప్రజలకు ప్రజావాణిపై అవగాహన కల్పిస్తున్న కిసాన్ మిత్ర రాష్ట్ర కో ఆర్డినేటర్ హర్ష


భక్తులకు వస్త్రాలు పంపిణీ చేస్తున్న సోమిరెడ్డి, వెంకటమ్మ దంపతులు

సేవలందించిన భక్తులకు వస్త్రాల పంపిణీ

తలమడుగు, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని కజ్జర్ల గ్రామంలో శ్రావణమాసం పురస్కరించుకొని గత నెల రోజులుగా నిర్వహించిన శబరిమాత అఖండ జ్యోతి కార్యక్రమంలో నిర్విరామంగా సేవలందించిన భక్తులకు కంచర్ల గ్రామానికి చెందిన రైతు కుటుంబ సభ్యులు వెల్మ స్వామి రెడ్డి వెంకటమ్మ దంపతులు రూ.లక్ష వ్యయంతో వంద మందికి వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాలను కూడా లెక్కచేయకుండా దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు, గ్రామ భక్తులలో ఉత్తమ సేవలందించిన వారిని గుర్తించి వస్త్రాలు పంపిణీ చేశారు. అలాగే గ్రామంలోని రామాల యం, శివాలయం, పోచమ్మ ఆలయంలో సేవలు చేస్తున్న భక్తులకు కూడా వస్త్రాలను పంపిణీ చేశారు. ఇందులో మాజీ మున్సిపల్ కమిషనర్ చింతలపల్లి దేవారెడ్డి, వీడీసీ అధ్యక్షుడు జైభారత్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కమలాకర్, శారద స్వామి, మాజీ సర్పంచులు నారాయణరెడ్డి, గణేష్ గంగన్న, తదితరులు పాల్గొన్నారు.


గిరిజన రైతులకు మినీకిట్స్ పంపిణీ చేస్తున్న అధికారులు

కూరగాయల సాగుతో గిరిజన రైతులకు మెరుగైన ఆదాయం

- జిల్లా ఉద్యాన వన పట్టు పరిశ్రమ అధికారి డి.నరసయ్య

ఉట్నూర్, ఆగస్టు24 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని గిరిజన రైతులు కూరగాయల సాగు ద్వారా మంచి ఆదాయం పొందాలని జిల్లా ఉద్యాన వన పట్టు పరిశ్రమ అధికారి డి.నరసయ్య అన్నారు. గిరిజన రైతులకు కావాల్సిన సాంకేతిక సలహాలు, సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా వివిధ రకాల కూరగాయల సాగు గురించి రైతులకు అవగాహన కల్పించారు. మన్నాపూర్, సోమవార్‌పేటలోని ఆదిమ గిరిజన రైతులైన (కోలాం)లకు ఐటీడీఏ ద్వారా సీసీడీపీ నిధులతో కూరగాయల మిని కిట్స్ (చిరుసంచి) ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే 10 రకాల కూరగాయలు కలిగిన ఈ కూరగాయల సంచిని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బుగుప్తా చొరవతో అందజేస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని నరసయ్య అన్నారు. గిరిజన రైతులకు మరిన్ని పథకాలను ఉద్యానశాఖ ద్వారా వారికి అందజేసి వారి ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 60 మంది రైతులకు కూరగాయ విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి నర్సయ్యతో పాటు ఐటీడీఏ ఉద్యానాధికారి గుడిమల్ల సందీప్‌కుమార్, ఆర్పీజీ ఎన్జీఓ ప్రోగ్రాం ఆఫీసర్ రవికుమార్, ఏకలవ్య ఫౌండేషన్ ప్రతినిధి పరమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

రద్దయిన డాక్టర్ డిప్యూటేషన్ : ఆత్మ చైర్మన్

బోథ్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): బోథ్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ మీఖిలేష్ డిప్యూటేషన్ రద్దయ్యిందని ఆత్మ చైర్మన్ జి.రాజు యాదవ్ తెలిపారు. జిల్లా అధికారులు సమాచారం లేకుండా డాక్టర్‌ను డిప్యూటేషన్ పైన నార్నూర్ మండలానికి జిల్లా అధికారులు పంపించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. అయితే స్థానికంగా డాక్టర్ లేకపోవడంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయన్న విషయాన్ని జిల్లా కలెక్టర్‌తో మాట్లాడడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. సమస్య తీవ్రతను తెలియజేయడంతో డిప్యూటేషన్ రద్దు చేసి డాక్టర్‌ను తిరిగి విధులు నిర్వహించే విధంగా ఆదేశాలు వస్తాయన్నారు.

కార్యకర్త ఆరోగ్య పరిస్థితిపై ఎమ్మెల్యే ఆరా

నేరడిగొండ, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని చిన్న బుగ్గారం గ్రామనికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాథోడ్ రాజును ఆదివారం ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. కాగా ఇటీవల ఆయన ఓపెన్ హార్ట్ సర్జరీ శస్త్ర చికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రాజు ఇంటికి పార్టీ నాయకులతో కలిసి వెళ్లారు. ఇందులో ఎంపీపీ సజన్, దేవేందర్ రెడ్డి, సురేందర్ రాథోడ్, స్థానిక సర్పంచ్ విలాస్, ఉత్తం సార్, మహేందర్, జక్క శ్రీధర్ రెడ్డి, మండల నాయకులు, తదితరులు ఉన్నారు.


చిన్న బుగ్గరాంలో కార్యకర్త ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

అనుమతులే లేవు.. పాఠశాల ప్రారంభం!

- సెంటర్ సాంగి వద్ద అనుమతులు లేకుండా కొనసాగుతున్న ఓ ప్రైవేట్ పాఠశాల
- 50 మంది పిల్లల పరిస్థితి ఏమిటి?

బీంపూర్, ఆగస్టు 24(ఆంధ్రజ్యోతి): అనుమతులు లేకుండానే ప్రైవేట్ పాఠశాలను ప్రారంభించారు. వివరాల్లోకి వెళ్తే... బీంపూర్ మండల కేంద్రానికి కూత వేటు దూరంలో సెంటర్ సాంగి వద్ద నూతనంగా శ్రీవిహాన్ పబ్లిక్ స్కూల్ ఇంగ్లీష్ మీడియంను ఎలాంటి అనుమతులు లేకుండానే గత కొన్ని రోజుల కింద ప్రారంభించారు. ప్రస్తుతం 50 మంది విద్యార్థులతో బోధన కొనసాగిస్తున్నారు.

ఎలాంటి సమాచారం ఇవ్వలేదు..
: శ్యాంసుందర్, మండల విద్యాధికారి, భీంపూర్



ఈ విషయమై తనకు ఏమీ తెలియదని, సమాచారం ఇవ్వకుండానే పాఠశాలను నడుపుతున్నారు. యూడీఐఈఎస్ నెంబర్ రాకుండా ఎలా నడుపుతున్నారో అర్థం కావడం లేదు. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం.


భీంపూర్‌లో అనుమతులు లేకుండా నడుపుతున్న ప్రైవేట్ పాఠశాల


పాఠశాల చుట్టూ ప్రహరీ లేకుండా ఇలా..

అనుమతులు లేకుండా ప్రారంభం

ఒక ప్రైవేట్ పాఠశాల ప్రారంభించాలంటే గుర్తింపు అనేది ఉండాలి. యూడీఐఈఎస్ నెంబర్ తప్పనిసరిగా ఉండాలి. అలాగే పాఠశాల కోసం భవనం నిర్మించాలి. చుట్టూరా ప్రహరీ గోడ నిర్మించాలి, పిల్లల కోసం ఆట స్థలం ఉండాలి. కానీ ఇక్కడ అలాంటిది ఏమి లేకుండానే అడ్మిషన్స్ ఎలా తీసుకున్నారు? దీని వెనకాల బడా నాయకులు ఎవరైనా ఉన్నారా? ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాలను ఎలా ప్రారంభించారనేది చర్చనీయాంశంగా మారింది.

ఏమీ తెలియదంటున్న అధికారులు

శ్రీవిహాన్ ప్రైవేట్ పాఠశాల భీంపూర్‌లో నడుపుతున్న అధికారులు తమకు మాత్రం తెలియదు అంటున్నారు. అధికారులకు తెలియకుండా ఇంత జరుగడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. బడి నడపడానికి యూడీఐఈఎస్ తప్పనిసరిగా ఉండాలని నిబంధలో ఉంది. కానీ ప్రస్తుత నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలకు ఆ నెంబర్ లేనట్లుగా సమాచారం. పాఠశాల నడిపేందుకు ప్రభుత్వ అనుమతులు తప్పనిసరి. కానీ ఎలాంటి అనుమతులు లేకుండానే పాఠశాల నడుపుతున్నట్లు తెలుస్తుంది. ప్రైవేట్ పాఠశాలకు కాంపౌండ్ వాల్ ఉండాలని నిబంధన ఉన్నా.. ఆ పాఠశాలకు ఎలాంటి కాంపౌండ్ వాల్ లేకుండానే నడుపతుఉన్నారంటున్నారు. ఈ సమాచారం మండల విద్య అధికారికి తెలుసా అంటే అది కూడా లేదు. మండల అధికారికి తెలియకుండానే ప్రైవేట్ యాజమాన్యం బడిని నడపడం విడ్డూరం!!